**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.25-07-2018.**

# <u>భార్యను కొట్టిన కేసులో భర్తకు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2012వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.559/2012 సెక్షన్ 498-ఎ, 323 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, గొల్లపూడికి చెందిన కొమ్మా కిరణ్ కుమార్(41)కు, ఈ రోజు అనగా ది.25.07.2018న 2వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్టేట్ కోర్టులో నేరం ఋజువైనందున రూ.1,000/- జరిమాన విదించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరధిలోని గొల్లపూడికి చెందిన కొమ్మా అరుణ గొల్లపూడిలోని డి.ఆర్.డి.ఓ ఆఫీసునందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తుండగా తన భర్త అయిన పై నిందితుడు కొమ్మా కిరణ్ కుమార్ ఆర్.టి.సి వర్కుషాపునందు కాంట్రాక్టు పని చేయుచుండగా తన భర్త తనను అనుమానిస్తూ ఉద్యోగానికి వెళ్ళవద్దు, ఇంటి దగ్గర ఉండమని చెప్పగా ఉద్యోగం మానివేసి ఇంటి దగ్గరే ఉంటుండగా ది.17.07.2012వ తేది సాయంత్రం తన భర్త ఇంటికి రాగా ఇంటిలో సరుకులు లేవు వంట చేయలేదు అని అరుణ అనగా దానికి తన భర్త అయిన పై నిందితుడు కిరణ్ కుమార్ తన జుట్టు పట్టుకుని కొట్టినట్లు ఇచ్చిన ఫిర్యదు మేరకు వన్‌టౌన్ ఎస్.ఐ శ్రీ రహమాన్ జానీ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, గొల్లపూడికి చెందిన కొమ్మా కిరణ్ కుమార్(41)పై కేసు నిరూపించ బడటంతో, 2వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్టేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు ఈ రోజు అనగా ది.25.07.2018న నిందితునకు రూ.1,000/- జరిమాన విదించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఆరుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---